

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## నేటి నుండి కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలు

**బిట్రగుంట, మార్చి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 2వ తేది నుండి 8వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. 8 రోజుల పాటు ఈ ఉత్సవాల్ని లక్షలాది మంది భక్తులు తిలకించేందుకు అన్ని వసతులు పూర్తి చేసినట్లు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు తెలిపారు.

**బ్రహ్మోత్సవాలలో నేడు...**

కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 2వ తేది ఉదయం గిరిప్రదక్షణ ఉత్సవంతో ప్రారంభం కానున్నాయి. అనంతరం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తుల్ని అలరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

## ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా ప్రయోగపరీక్షల పర్యవేక్షణ



**నెల్లూరు,మార్చి1 ప్రభాతవార్త-విద్య** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బుధవారం 94 కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్ ప్రయోగ పరీక్షలకు ఆన్‌లైన్ స్ట్రీమింగ్ మరియు ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ రెండు పద్దతుల ద్వారా పర్యవేక్షిస్తున్నామని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన పరీక్షలకు ఆయన ఆయన కార్యాలంయలో ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు నేడు ఈ పరీక్షలు ఉదయం, మద్యాహ్నం రెండు విభాగాలుగా 86 జనరల్, 6 ఒకేషనల్ కేంద్రాల్లో నిర్వహించటం జరిగిందన్నారు. ఉదయం నిర్వహించిన ప్రయోగ పరీక్షల్లో 3074మంది జనరల్ విద్యార్ధులు హాజరు కావాల్సి ఉండగా 3014 మంది హాజరైయ్యారని, అలాగే 255మంది ఒకేషనల్ విద్యార్ధులు హాజరుకావాల్సి ఉండగా 217మంది హాజరైయ్యారన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన ప్రయోగ పరీక్షల్లో 2609మంది జనరల్ విద్యార్ధులు పాల్గొనాల్సి ఉండగా 2569మంది హాజరైయ్యారన్నారు. ఒకేషనల్ విద్యార్ధులు 11మందికి 11 మంది హాజరు అయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సమస్యలు ఉంటే తమ కంట్రోల్ రూం నెంబర్ 0861-2320312కు కాల్ చేయ్యాలని కోరారు. కాగా పరీక్షల పర్యవేక్షణలో భాగంగా ఆర్ఐఓ 3 కేంద్రాలను , జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాము 6 కేంద్రాలను, హైపవర్ కమిటి సభ్యులు 5 కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 23కేంద్రాలను పరిశీలించటం జరిగింది.

## విషజ్వరంతో విద్యార్థిని మృతి



**చేజర్ల,మార్చి1ప్రభాతవార్త:** మండలంలోని ఆదూరుపల్లి ఉన్నతపాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ముత్యాల ఇషిత(8) విషజ్వరంతో మృతిచెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఆత్మకూరు మండలం వాసిలికి చెందిన ముత్యాల నారాయణ-సుజాతలకు ఇద్దరు కుమార్తెలు . అయితే నారాయణ జీవనాధారం కోసం తమ బావ గ్రామమైన చిత్తలూరుకు వచ్చి ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో ప్రతిరోజూ ఇద్దరు కుమార్తెలను పాఠశాలలో వదిలి ఆటో తోలేవాడు. వారం రోజుల క్రితం పాఠశాలలోని ప్రేయర్ జరుగుతున్న సమయంలో ఇషిత కళ్ళు తిరిగి పడిపోవడంతో ఉపాధ్యాయులు మాత్రలు మింగించి కుటుంబ సభ్యులకు ఫోన్‌ద్వారా సమాచారం తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చి ఇషితను స్థానికంగా ఉన్న ఓ వైద్యునివద్ద చూపించారు. 10రోజుల క్రితం జ్వరంగా ఉండడంతో రక్తపరిక్ష చేయించగా టైఫాయిడ్ వచ్చిందని అందుకు సంబంధించిన మందులను డాక్టర్ ఇచ్చారు. రెండురోజులు వాటిని వాడగా ఇషితకు మొహం వాయడంతో జాండీస్ అయి ఉండవచ్చని లివర్ పరిక్ష చేయించమని డాక్టర్ సూచించడంతో ఇషితను సోమవారం చెన్నైకి తీసుకెళ్ళారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఇషిత మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిలుకోటి లక్ష్మీరాజ్యం , ఉపాధ్యాయులు ఉప్పు శ్రీరాములు , చెంచి వేణుగోపాల్ లతా మహేశ్వరి, తెలగలేని విజయలలితలు ఇషిత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు . పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మెలసి ఆడుతుండడం , విద్యలో ప్రతిభ చూపుతున్న ఇషిత మృతి పట్ల తోటి విద్యార్థులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## హత్యకేసులో ముద్దాయిలు అరెస్ట్




**నెల్లూరు క్రైమ్,మార్చి1,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని టూటౌన్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్యకేసుకు సంబంధించి ముద్దాయిలను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు.నగర డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహేష్ హత్యకు సంబంధించిన కేసులో ముద్దాయిలను పట్టుకుని విలేకర్ల సమావేశం నిర్వహించారు.డిఎస్పీ మాట్లాడుతూ ఈ హత్య సంఘటనలో పాల్గొన్న నింధితులు పలు కేసుల్లో పాల్గొని ఉన్నట్లు చెప్పారు.వీరందరిపై ఈపాటికే పలుచోట్ల కేసులు నమోదు చేసి నేరస్తుల జాబితాలో పేర్లు నమోదైందని డిఎస్పీ ప్రకటించారు.మహేష్ హత్య పథకం ప్రకారం చేశారని వెల్లడించారు. పాతకక్షల నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని పోలీసుల ముందు ముద్దాయిలు అంగీకరించారని డిఎస్పీ విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు.ఈ ఘటనలో ఏడుగురితోపాటు మరొకరు కూడా పాల్గొన్నారని అతన్ని త్వరలో పట్టుకుంటామని డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు.ఈ కేసుకు సంబంధించి సృంజన్‌కృష్ణ,(చింటూకు) హతుడు మహేష్‌కు మద్య ఉన్న చిన్నపాటి వివాదంలో కొట్టుకున్నారని దీంతో చింటూ మహేష్‌పై కక్ష పెంచుకుని హత్యకు పాల్పడ్డారని తెలియజేశారు.ఇందుకోసం గతనెల 24న రక్కీ నిర్వహించినట్లు గుర్తించామన్నారు.రాత్రి 10గంటల సమయంలో సంఘంలోని మహాలక్ష్మీ దేవాలయం వద్ద క్యారమ్స్ ఆడుతున్న మహేష్‌పై నింధితులు బైకులపై వచ్చి ఒకేసారి కత్తులతో దాడి చేసి పారిపోయినట్లు పేర్కొన్నారు.ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్పీ విజయరావు ఆదేశాలమేరకు ఏఎస్పీ హేమవతి,డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్టోనల్స్‌పేట సిఐ సుబ్బారావు విచారణ చేసి సంఘటనలో పాల్గొన్న ముద్దాయిలను అరెస్టు చేశారు.సంజయ్‌కృష్ణ,కాకులభాను,విష్ణువర్ధన్, పాలసాయిజగదీష్,మించాలన శ్రవంత్, షేక్.రెహ్మాన్, ఆర్.వెంకటేష్, చల్లా రవీంద్రలను అరెస్టు చేశామని డిఎస్పీ వెల్లడించారు.ఈ కేసు పురోగతిసాధించడానికి ఎస్సై తిరుపతయ్య,సిబ్బంది తురకా శ్రీనివాసులు,ఆర్‌వి రత్నం, ఎస్.గోపాలయ్య, ఎస్.సురేంద్ర బాబు, మోహనకృష్ణ, బి.మోహన్‌బాబులను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కలువాయమ్మకు బాణాల చీర సమర్పణ



**కలువాయి మార్చి 1ప్రభాతవార్త** కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ అమ్మవారికి బుధవారం బాణాల చీర సమర్పణ కార్యక్రమాన్ని కలువాయి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి కుటుంబసభ్యుల ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి ప్రీతికరమైన బాణాల చీరను పద్మశాలి కుటుంబీకుల ఇంటి నుండి తప్పెట్లు తాళాలలతో సాంప్రదాయ బద్దంగా చీరను తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించారు.అనంతరం అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు.విశిష్టతమైన బాణాల చీర అమ్మవారికి అలంకరించడం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.మద్యహ్నం దేవస్దానం నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఉభయకర్తలు పెద్దఎత్తున మహిళలు పాల్గోన్నారు.

## జెడ్పీలో స్వమిత్వ స్కీమ్‌పై సమావేశం



**నెల్లూరు అర్బన్,మార్చి1 ,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కొత్త జిల్లాపరిషత్ కారా ్యలయ సమావేశ మందిరంలో బుధవారం స్వమిత్వ సమావేశం జరిగింది. ఏ సమావేశం జడ్‌పీ సిఈవో బి.చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు.సామిత్వ రీసర్వే 42అంశాల రిజిస్ట్రేషన్ రిజిస్టర్స్ తదితర వాటిపై చర్చించడం జరిగింది.ఈ సమావేశానికి ఈవోపిఆర్,ఆర్‌డి,పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల స్లిపుల పంపిణీ 8వ తేదీ లోపు పూర్తి



**నెల్లూరు అర్బన్,మార్చి1,ప్రభాతవార్త** జిల్లాలో పట్టభద్రులు,ఉపాధ్యాయల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల స్లిపుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 8వ తేదీలోగా పూర్తిచేస్తామని ఎన్నికల అధికారి,జిలా ్ల కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఎన్నికల ఏర్పాట్లుపై జిల్లా ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్‌బాబు పలు అంశాలను ముఖ్య ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని వెళ్లారు.జిల్లా లో మొత్తం 1,15,800మంది ఓటర్లు ఉన్నారని అందులో పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 1,07,630ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వెల ్లడించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 8,165 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.ఇందుకు సంబందించి ఓటర్ల స్లిపులు ముద్రించడం జరిగిందని వాటిని ఈనెల 8వ తేదీలోగా సంబంధిత అధికారుల ద్వారా ఓటర్లకు అందజేస్తామని చెప్పారు.పోలింగ్ సామాగ్రి,పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అన్ని సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు.పోలింగ్ విధులు నిర్వహించే ప్రోసీడింగ్ అధికారులు,ఏపీవో లకు గత ఫిబ్రవరినెల 27న మొదటిసారి శిక్షణా తరగతులు నిర్వహించినట్లు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల అధికారులకు తెలియజేశారు.మరళా ఈ నెల 9న రెండవ శిక్షణా అలాగే సూక్ష్మపరిశీలకులకు 6వ తేదీన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా మొత ్తం 169పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి నట్లు చెప్పారు.అందులో పట్టభద్రుల కోసం 129కేంద్రాలు,ఉపాధ్యాయుల కోసం 40పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.వీటిల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని విధులు నిర్వహించే వారికి దీనిపై ఈనెల 8న అవగాహనా సద స్సు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 4డివిజన్లు అవసరమైన అన్నీ బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధంగా ఉన్నాయన్నారు.

ఓటర్ కార్డుతో ఆధార్ అనుసందానం పురోగతిలో ఉందని,నెల్లూరు నగరం,గ్రామీణ ప్రాంతాలు మినహా జిల్లా వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణకు 440మంది పివోలు, ఏపివోలను నీయమించనట్లు చెప్పారు.పోస్టల్ బ్యాలెట్లు అందజేసే వారికి ఫారం12 ఈనెల 9వ తేదీనాటికి సేకరించడం పూర్తిఅవుతుందన్నారు.జిల్లా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.1300మంది వివిధ ర్యాంకుల అధికారులు సిబ్బందిని ఎన్నికల నిధులు కోసం నియమించినట్లు తెలియజేశారు. 49ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు,21రూట్లలో మొబైల్ అధికారులను నియమించినట్లు ఎస్పీ వివరించడం జరిగింది.సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా దళాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 13వ తేదీన ఉదయం 8గంటల నుండి 4గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.డివిజన్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉన్నారని ప్రత్యేక విభాగాలు,వెబ్ కాస్టింగ్ పనితీరును కూడా పరిశీలించడం జరిగిందన్నారు. వాకీటాకీల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఎన్నికల ఏఆర్‌డిఆర్‌వో వెంకట నారాయణమ్మ,అధనపు ఎస్పీ హిమవతి, కందుకూరు సబ్‌కలెక్టర్ శోభికా, ఆర్డీవోలు మలోలా, సీనానాయక్,ఎన్నికల నిర్వహణఅధికారి టి.బాపిరెడ్డి, ప్రేమ్‌కుమార్, బి.చిరంజీవి, వెంకటరావు, శ్రీనివాసులు,సురేష్‌కుమార్,చెన్నుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్ నుండి మిషన్ హోల్ దిశగా నెల్లూరు కార్పొరేషన్




**నెల్లూరు కార్పొరేషన్,మార్చి1,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో మా ్యన్‌హోల్ నుండి మిషన్‌హోల్ దిశగా పురోగాభివృద్ధిలో నెల్లూరు కార్పొరేషన్ ఉందని కమీషనర్ హరిత చెప్పారు. బుధవారం పలు అంశాలపై నగరపాలకసంస్థ కార్యాలయంలో వెబ్ సెమినార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని పట్టణాలు,నగరాల్లో 100శాతం మిషన్ల ద్వారా పనిచేసేందుకు అనుమతించినట్లు చెప్పారు.ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్ విడుదల చేశారు.మ్యాన్‌హోల్ నుండి మిషన్‌హోల్ దిశగా ఏపిలోనే నగరపాలక సంస్థ అగ్రస్థానంలో ఉన్నట్లు చెప్పారు.దీనిపై భారత ప్రధాని నరేంద్రమోధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2023లో కమీషనర్ పాల్గొనే అవకాశం లభించిందని హరిత తెలియజేశారు.పట్టణంలో మ్యాన్‌వల్ స్కావెంజింగ్ నిషేదించినట్లు చెప్పారు.అలాగే సఫాయి మిత్ర స్కీమ్ కూడా అమలుపరుస్తున్నట్లు చెప్పారు. ఎక్కువగా యంత్రాలు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.నగరపాలక సంస్థ ఉపాధిభద్రతకు ఇచ్చే ప్రతినెలా కార్మికులకు 10వేల రూపాయలు ఆదాయం వచ్చే విధంగా జీవన ఉపాధి కల్పించమైందని ఆమె పేర్కొన్నారు.ప్రతిచోటా ఇంటి వద్ద ఉన్న సెప్టిక్‌ట్యాంక్ లను ప్రతి 3సంవత్సరాలకు ఒకసారి శుభ్రపరిచే విధంగా యజమానులకు సూచించాలని వారిలో అవగాహన కల్పించాలని కమీషనర్ సిబ్బందిని కోరారు.ప్రతి 3 నెలలకు ఒకసారి సఫాయిమిత్రకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో శ్రద్ధ వహించాలని చెప్పారు.పట్టణంలో ఉన్న ప్రజలందరూ 1420అనే నెంబర్ కాల్‌సెంటర్‌ను వినియోగించుకోవాలని చెప్పారు.

ఈ వెబ్‌సెమినార్ వీడియో కాన్ఫరెన్స్‌లో నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన ఎస్సీ టి.సంపత్‌కుమార్, ఎస్ఈ సంజయ ్య చంద్రయ్య, సహదేవయ్య,నవజీవన్,ఎన్‌జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తాచాటిన జిల్లా విద్యార్థిని



**నెల్లూరు,మార్చి1 ప్రభాతవార్త-విద్య** ఫిబ్రవరి27,28 తేదీల్లో విజయవాడ లయోలా కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో బోగోలు మండలం బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వై.భావన రూపొందించిన ఎకోఫ్రెండ్లీ ఫార్మర్‌స్టిక్ నమూనా రాష్ట్రస్థాయిలో సత్తాచాటి ద్వితీయస్థానాన్ని సాధించింది.

ఈ సందర్భంగా భావనను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని ఆమె కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతు జిల్లాకు చెందిన విద్యార్థిని రూపొందించిన నమూనా రాష్ట్రస్థాయిలో సత్తాచాటి బహుమతిని గెలుచుకోవటం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా సైన్స్ ప్రయోగాల్లో పాల్గొనాలని కోరారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచిన నమూనా జాతీయస్థాయి ప్రదర్శనలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. సర్వశిక్ష అభియాన్ పిడి ఉషారాణి మాట్లాడుతు విద్యార్థులకు సైన్స్‌పై మక్కువ పెరిగేందుకు ఇటువంటి ప్రదర్శనలు అవసరమన్నారు. బవిష్యత్‌లో వారు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జి.శ్రీనివాసులు, ఎంఈఓ జయంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేపినాపి పిహెచ్‌సిని తనిఖీ చేసిన రాష్ట్ర వైద్యాధికారి



**వేపినాపి(రాపూరు), మార్చి 01 ప్రభాతవార్త** రాపూరు మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుదవారం రాష్ట వైధ్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సిలోని రికార్డులు, ఏఎన్ఎం రికార్డులు, ల్యాబ్ టెక్నిషియన్ రికార్డులు, తనిఖీ చేశారు. అనంతరం రాపూరులోని ఏఎన్‌యం రికార్డులను తనిఖీ చేసి అక్కద వున్న గర్భవతులను పిలిచి వారికి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.గర్బవతులకు అందించాల్సిన వైద్య సేవలు, మందులు గురించి సిబ్బందికి వివరించారు. ఈయన వెంట పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వి.వి.సూర్య ధర్మేంద్ర, డాక్టర్ ఎన్.గిరీషా,

పిహెచ్ఎన్ హసీనా, ఎంపిహెచ్ఓ బాలకోండయ్య, సూపర్‌వైజర్ ఇందిరమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కాంతమ్మ, భార్గవి, ల్యాబ్ టెక్నిషియన్ శైలమ్మ తదితరులున్నారు.

## దిశ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మహిళా కమిషన్ సభ్యురాలు



**నెల్లూరు టౌన్,మార్చి1,ప్రభాతవార్త** జిల్లాకేంద్రమైన నెల్లూరు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన దిశ పోలీస్‌స్టేషన్‌ను ఏపి రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు గజ్జల వెంకటలక్ష్మీ బుధవారం సందర్శించారు.సఖీ వన్‌స్టాప్ సెంటర్‌ను పరిశీలించారు.నిర్వహణపై ఆమె క్షుణంగా చర్చించారు. అధికారులు,సిబ్బందితో మాట్లాడారు. బాధితులకు అండగా నిలిచి వారికి తగు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కోరారు.ఆపద సమయంలో ఆశ్రయం కోరుతూ వచ్చిన బాధితులకు అండగా నిలబడి భరోసా కల్పించాలని వెంకటలక్ష్మీ చెప్పారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది బాధితులకు భరోసా కల్పించినప్పుడే ప్రభుత్వఆశయం నెరవేరుతుం దన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దిశ వన్‌స్టాప్ సెంటర్(సఖీ) దిశనపోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన అనంతరం అక్కడి వారితో మాట్లాడటం జరిగింది. అలాగే గృహహింసకు సంబంధించి మహిళలతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.దిశ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 4న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి కె.సౌజన్య,సఖీ అడ్మినిస్ట్రేషన్ షేక్.షహనాజ్,డిఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

## గుడికి స్థలం కావాలంటు అభ్యర్ధన



**ఉదయగిరి మార్చి 1 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామానికి చెందిన యాదవులు ఉదయగిరి తహసిల్దారుకు గుడికోసం భూమి ఇవ్వలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు గండిపాళెం నందు సుమారు 110 కుటుంబాలు ఉన్న యాదవులు నాగవరప్పమ్మ గుడికి నేర్మించుకొనుటకు 20 సెంట్లు భూమి మంజూరు చేయవల్సిందిగా వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రాజా, పాముల రాజా, మాల్యాద్రి, కొండయ్య, నవీన్, రమణయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుకు కాకర్ల ఆర్ధికసహాయం



**ఉదయగిరి మార్చిర 1 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం ఆర్లపడియా గ్రామనందు ముట్టుకుందు చిన్నపరెడ్డి సాగుచేస్తున్న వరి పంట అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయారు. ఈవిషయం తెలుసుకున్న కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ఆర్లపడియలోని బాధితుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. తన వంతు సహాయంగా 25 వేలు నగదుతోపాటు, రైతుకు పవర్‌స్ప్రేయర్ అందించారు. జనవరి నెల 8 వ తేది ట్రస్టు ప్రారంభోత్సవం నాడు నిరుపేద రైతులకు పనిముట్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపిన ఆయన అందులో భాగంగా ఉదయగిరి మండలం ఆర్లపడియా గ్రామానికి చెందిన ముట్టుకుందు చిన్నపరెడ్డి ఇంటి వద్ద పవర్ స్ప్రేయర్ ఉంచడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని నిరుపేద రైతులు వారికి అవసరమైనప్పుడు చిన్నపరెడ్డి వద్ద నుండి పవర్ స్ప్రేయర్ తీసుకొని వినియోగించుకోవాలని తెలిపారు. అంతే కాకుండా సచివాలయాలలో రైతు భరోసా కేంద్రాలలో నిరుపేదల అభ్యర్ధన మేరకు పవర్ స్ప్రేయర్లు అందించడం జరుగుతుందని కాకర్ల చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ తెలిపారు. అనంతరం యాక్సిడెంట్‌లో కాలుకి తీవ్రగాయమైన రైతు ఇర్ల రమణయ్యకు 10 వేల రూపాయాలు నగదు సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ వెంట సర్పంచ్ ముట్టుకుందు తిరుపతి రెడ్డి, వాడకప్పు మాల్యాద్రి, కిరణ్, మధురెడ్డి, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు, రైతులకు సహాయపడుతున్న కాకర్ల చారిటిబుల్ ట్రష్ట్



**కలిగిరి, మార్చి01, ప్రభాతవార్త;** పేదలకు, రైతులకు, అణగారిన వర్గాలకు అందుబాటులో ఉంటూ సహాయపడే సేవాసంస్థ కాకర్ల చారిటీబుల్ ట్రష్ట్ అని నాగసముద్రంగ్రామ సర్పంచి దమ్ము శ్రీనివాసులు తెలిపారు. బుదవారం నాగసముద్రం రైతు బరోసా కేంద్రానికి రైతులకు ఉపయోగపడే పవర్ స్ప్రేయరు (తైవాన్‌స్ప్రేయర్లు)కాకర్ల చారిటీబుల్ ట్రష్ట్‌ద్వారా అదినేత కాకర్ల సురేష్ అందజేశారు. ఈ స్ప్రేయర్లను గ్రామ సర్పంచి దమ్ము శ్రీనివాసులు, ఉపసర్పంచి అక్కెంహజరత్‌రెడ్డి చేతులమీదుగా రైతు బరోసా కేంద్రానికి అందజేశారు. అదేగ్రామానికి చెందిన వికలాంగుడైన డేగా రాగవేంద్ర అనే యువకుడికి రు. 10వేలరూపాయల చెక్కును అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కాకర్లట్రష్టు చైర్మన్ సురేష్ మాట్లాడుతూ పేదలను, పేదరైతులను ఆదుకునే ఉద్దేశ్యంతోనే ఈ ట్రష్టును ప్రారంబించామన్నారు.

ఆక్రమంలోనే తమ ప్రటష్టు ప్రారంబోత్సవంలో రైతులకు అవసరమైన పనిముట్లు అందజేస్తామని మాట ఇచ్చామని రైతుల కోరిక మేరకే ఈ తైవాన్ స్ప్రేయర్లు ప్రజలకు ఉపయోగపడే విదంగా రైతుబరోసా కేంద్రానికి అప్పగించడం జరిగిందన్నారు. ఏరైతు అవరమైనా ఇపరిక రాన్ని వాడుకోవచ్చనేఉద్దేశ్యంతో అందజేయడం జరిగిందన్నారు.

అదేవిదంగా గ్రామానికి చెందిన యువకుడు రాగవేంద్ర ప్రమాదంలో కాలు పోగోట్టుకున్న విషయం తెలిసి చలించిపోయానన్నారు. ఆయువకునికి తమవంతు సహాయంగారు. 10వేలు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉదయగిరి నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో కాకర్ల చారిటిబుల్ ట్రష్ట్‌ద్వారా ప్రజలకు అనేక రకాలుగా సేవలు చేస్తూ ప్రజలకు దగ్గరకావడం జరిగిందన్నారు. తమ ట్రష్టు ప్రజలకు శేవచేయడానికే స్తాపించిందన్నారు. మెట్టప్రాంతమైన ఉదయగిరిలో మంచిచేయడమే తమ ఉద్దేశ్యమన్నారు. తమ గ్రామానికి అడగకుండానే సయమందించిన ట్రష్టఅదినేత కాకర్ల సురేష్‌కు సర్పంచి గ్రామపెద్దలు ఘన సన్మానంచేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచి అక్కెఅఝరత్‌రెడ్డి, మదురెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**వింజమూరు, మార్చి1ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ బలపరచిని పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థులైన పుట్టుబోయిన బ్రహ్మానందం, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిల గెలుపుకు బిజెపి, అనుబంధశాఖ లు బాధ్యతాయుతంగా పనిచేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. వింజమూరులో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి సహకరించడానికి సమర్థులైన ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులను ఎంపిక చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో నందనవనం ప్రభాకర్‌రావ్, గుంటూరు బిజెపి విస్తారక్ బిజెపి అధ్యక్షులు మాల్య హరికృష్ణ, రంగారావ్, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్‌ని గెలిపించుకుందాం

**పొదలకూరు మార్చిర 1 ప్రభాతవార్త:** టిడిపి తూర్పు రాయలసీమ అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్‌ని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి మండలాద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు పిలుపునిచ్చారు. మస్తాన్‌బాబు ఆద్వర్యంలో బుధవారం మండలంలోని మహ్మదాపురం, సూరాయపాళెం, విరువూరు పట్టణంలోని విఙ్ఞాశ్వరా కాలనీ వ్యవసాయ కార్యలయం హైస్కూల్‌లోను సచివాలయాలలోను ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తలచిరు మస్తాన్‌బాబు మాట్లాడుతు రాబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి అభ్యర్దిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సి నబాద్యత ప్రతి ఒక్కరి పైన ఉందని చెప్పారు. యువతకు ఉద్యోగం ఉపాధీ అవకాశాల సంపూర్ణమైన అవగాహన ఆలోచన కలిగిన వ్యక్తి కంచెర్ల శ్రీకాంత్ అని అన్నారు. అటు వంటి వ్యక్తిని శాసనమండలికి పంపిస్తే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పట్టభద్రులంతా ఆలోచించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. తమ మొదటి ప్రాధాన్యత ఓటును కంచెర్ల శ్రీకాంత్‌కి వేయాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు క్లష్టర్ ఇన్‌చార్జి అడపాల సుధాకర్‌రెడ్డి, బొద్దులూరు మల్లికారు జ నాయుడు, కృష్ణయాదవ్, వై శివారెడ్డి, రవి, ఎంపులూరురామకృష్ణా, అలూరుపూరు శ్రీనివాసులు, అయ్యగారిపాలెం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం



**సీతారామపురం మార్చి 1 ప్రభాతవార్త:** సీతారామపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదోవతరగతి విద్యార్థులకు బుధవారం నుండి ప్రతి రోజు సాయింత్రం 7.30నిమిషాల వరకు స్టడి అవర్స్ ఉన్నందు వలన వారికి అల్పాహారం దాతల సహాకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడితల సుధాకర్ కోరడంతో పాలగిరి శ్రీనివాసులు అల్పాహారం ఏర్పాటు చేశారు. సుధాకర్ మాట్లాడుతు స్పందించి ముందుకు వచ్చిన శ్రీనివాసులకు ధన్యవాదాలు తెలిపారు.

## కావలి నియోజకవర్గంలో 'కంచర్ల'కు అధిక మెజార్టీ సాధించాలి



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త:** కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్‌కు అధిక మెజార్టీ సాధించేలా పాటుపడాలని టిడిపి కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కావలి పట్టణ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై మాలేపాటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ ఖచ్చితంగా విజయం సాధించేలా పాటుపడాలన్నారు. అన్ని నియోజకవర్గాలకన్నా కావలి నియోజకవర్గంలోనే అధిక మెజర్టీ రావాలన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఓటర్లను కలిసి ఓటును అభ్యర్ధించాలన్నారు. వారి ఓటు కంచర్లకు పడేలా మన విధానం వుండాలన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మంచి ఫలితాలను సాధించాలన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించుకోలేని జగన్

**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం:** ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నువ్వు ఓటు ఎందుకు నమోదు చేసుకోలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం. వెంకటరమణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఎమ్మెల్సీ ఎన్నికలకు అనర్హుడని అందుకు కారణం ఆయన పదో తరగతి ఫెయిల్ కావడ మేనని ఎద్దేవా చేశాడు. అలాంటి నువ్వు టీడీపీని ఉద్దేశించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టే దమ్ము నీకుందాని చంద్రబాబుపై సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ నువ్వు డైపర్లు వేసుకునే రోజుల్లోనే టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని ఆనం వివరించారు. అలాంటి టీడీపీని ఎవరు వచ్చినా ఏమీ చెయ్యలేరని ఆయన స్పష్టం చేశారు. ముందు నువ్వు ఏ పాఠశాలలో చదివావో చెప్పాలని డిమాండ్ చేశారు. టెన్త్ ఫెయిల్ అయిన నువ్వు ఎన్నికల్లో 175 స్థానాలు గెలవాలంటే ప్రస్తుతం అది కలలోని మాటేనన్నారు. ఈసారి అవినీతి, అక్రమాలు చేసైనా గెలవాలంటే నీ తాత తరం కూడా సాధ్యం కాదన్నారు. జగన్ నువ్వు బూస్ట్ నాకొద్దు మమ్మీ అనే రోజుల్లోనే టీడీపీ పుట్టిందని, నేడు కాఫీ స్థాయికి వచ్చి టీడీపీని విమర్శించే స్థాయికి, సవాల్ విసిరే అంత వయస్సు నీకు లేదు జగన్ అని ఆనం వ్యం గ్యాస్త్రాలు విసిరాడు. దమ్ము, ధౌర్యాలు గరించి మాట్లాడే స్థాయికి వస్తే నువ్వు పెద్ద మగాడివి అనుకుం టున్నావని ఆయన ప్రశ్నించాడు. ఒక పార్టీని విమర్శించే ముందు ఆ పార్టీ అనుభవమెంత నీ వయస్సెంతని గుర్తు పెట్టుకుని మాట్లాడాలని వెంకటరమణారెడ్డి హితవు పలికాడు.

## ట్రాన్స్‌ఫార్మర్ చోరీపై విచారణ



**వింజమూరు, మార్చి1ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని హరిత గార్డెన్స్‌లో ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ని పగులగొట్టి అందులోని కాపర్‌వైరును చోరీ చేయడంతో రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు . ట్రాన్స్‌ఫార్మర్ చోరీ విషయమై విజిలెన్స్ ఎస్ఐ సుబ్బారావు బుధవారం వింజమూరుకు వచ్చి విచారించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 16కెవి త్రీఫేస్ ట్రాన్స్‌ఫా ర్మ ర్‌ను ధ్వంసం చేసి వైరును చోరీ చేసిన నేపథ్యంలో విచారణ చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు, విజిలెన్స్ కానిస్టేబుల్ సీతారామయ్య ఉన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు నేతల కృషి



**వింజమూరు, మార్చి1ప్రభాతవార్త:** బిజెపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి వెంకటరావ్ , గుంటూరు బిజెపి విస్తారక్ అధ్యక్షులు మాల్య హరికృష్ణ , జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసులు, కలిగిరి ఒబిసి మండల అధ్యక్షుడు కె. శ్రీనివాసులు, బిజెవైఎం నాయకులు రాజేష్‌నాయుడులు ఓటర్లను కలిసి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని కోరారు. అందులో భాగంగా మండలంలోని పలు ప్రాంతాల్లో ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి పుట్టుబోయిన బ్రహ్మానందం, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిలను ప్రధమ ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త:** టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కోరారు. కావలి పట్టణ 26వ వార్డులో బుధవారం క్లస్టర్ ఇన్‌చార్జ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్‌కు వేసి గెలిపించాలన్నారు. వైసిపి అరాచక పాలనను గుర్తు పెట్టుకొని తమ అమూల్యమైన ఓటును కంచర్ల శ్రీకాంత్‌కు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిగుంట రమేష్, బూత్ కన్వీనర్లు పులివర్తి రాజా, టిడిపి నేతలు ఇండ్లూరి మహేష్, ఇండ్లూరి సురేష్, శ్రీనివాసులు, పార్దసారధి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టిడిపి నేతలు

**కందుకూరు, మార్చి1, ప్రభాతవార్త :** శాసనమండలి ఎన్నికల ప్రచారం బుధవారం సాయంత్రం టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరులోనిర్వహించారు. ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా యువతను కలిసి తెలుగుదేశం అభ్యర్ధికి మద్దతు ప్రకటించాలనికోరుతూ విస్రృత ప్రచారం చేస్తున్నారు. కందుకూరు పట్టణంలోని యర్రగుంటపాలెం, జనార్ధనకాలనీ, ఉప్పుచెరువు, కోటారెడ్డినగర్, ఆదిఆంధ్ర కాలనీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు నియోజకవర్గ పరిశీలకులు చిట్టిబోయిన చిట్టిబాబు హాజరైయ్యారు. తూర్పు రాయలసీమ పట్టభద్రులఅభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తిచేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఖరి వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు పరారైనట్లు చెప్పారు. ఏటా జనవరి1న విడుదల చేస్తామన్న జాబ్‌క్యాలెండర్ ఏదని ప్రశ్నించారు. నిరుద్యోగులను దగా చేసినట్లు గుర్తుచేశారు. ఈ ప్రచారంలో దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధు, వడ్డెల రవిచంద్ర, చుండూరి శ్రీను, చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, నాదెళ్ల వెంకటసుబ్బారావు తదితరులు హాజరైయ్యారు.

## హరినారాయణరెడ్డికి అభినందనలు తెలిపిన మిడతల



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం:** సంగం-నెల్లూరు బ్యారేజీ నిర్మాణాల్లో విశేష కృషి చేసిన ఆనాటి తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్ కే.హరినారాయణరెడ్డికి భారతీయ జనతా పార్టీ నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల. రమేష్ బుధవారం ఆయన చాంబర్‌లో పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ నుంచి రాష్ట్రంలో జల వనరుల శాఖ నుంచి జిల్లాలో పెన్నార్ డెల్టా వ్యవస్థను ఆధునీకరిం చ డంలో సమీకృత జలవనరుల నిర్వహణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సిబిఐపి అవార్డును సంఘం బ్యారేజీ దక్కించుకుంది. తీవ్రమైన కరువు సమ యంలోను సోమశిలపై ప్రాంతం నుంచి నెల్లూరు జిల్లాకి నీరు రానప్పటి పరిస్థితుల్లో కూడా నెల్లూరు కురిసే వర్షపు నీటిని బొగ్గేరు, బీరాపేరు, సీతమనేరు లాంటి వాగులు, వంకల నుంచి వచ్చే నీటిని సంఘం బ్యారేజీ వద్ద నిల్వ చేసుకుని రైతాంగం ప్రాధమిక అవసరాలకు జిల్లాలోని ప్రజానీకానికి త్రాగునీటి అవసరాలకు సంఘం బ్యారేజీ ఉపయోగపడుతుందన్నారు. అటువంటి బ్యారేజీ నిర్మాణంలో అనేక అడ్డంకులు ఏర్పడిన జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు చొరవతో తెలుగుగంగ చీఫ్ ఇంజనీర్‌గా హరినారాయణరెడ్డి ప్రాజెక్టు పూర్త య్యేందుకు విశేష కృషి చేశారన్నారు. చక్రధర్‌బాబు తెలుగుగంగ ఎస్సీ హరినారాయ ణరె డ్డిలు మార్చి మూడొవ తారీఖున కేంద్ర ప్రభుత్వం పవర్ మినిస్టర్ నుంచి అవార్డును అందుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు చిల కా. ప్రవీ ణ్‌కు మార్, యాకసిరి. ఫణిరాజు, మల్లి. రవి, నారాయణ, మారం. కృష్ణ, కాలంగి. సుబ్బారావు పాల్గొన్నారు.

## కొమ్మలపూడిలో చెత్త సంపద కేంద్రం తనిఖీ చేసిన ఎంపిడివో



**మనుబోలు, మార్చి 1 ప్రభాతవార్త** కొమ్మలపూడి గ్రామంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు ఎస్‌డబ్ల్యుపిసి, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. అక్కడ పిల్లల ఆహారాన్ని పరిశీలించారు. స్వయంగా తిని రుచి చూశారు. బాలింతలను, గర్భవతులను, అక్కడే వున్న ఎఎన్‌యం, ఎంపిహెచ్‌డబ్ల్యు అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా చూశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బందెల వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్, ఫీల్డ్ అసిస్టెంట్ బట్ట మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మీపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బిట్రగుంట, మార్చి 1 ప్రభాతవార్త** బోగోలు మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా రైతు భరోసాకు వచ్చి ధా న్యాన్ని రైతులు గిట్టుబాటు ధర కోసం విక్రయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మి, సిబ్బంది పాపయ్య, కెనడీ, రైతులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆదిశగా ముందుకు సాగితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని రామనాథమ్మ అకడమిక్ చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో గత సంవత్సరం 10వ తరగతిలో 567 మార్కులు సాధించిన సాయి అఖిల అనే ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థినికి ట్రస్టు ద్వారా రూ.55 వేల విలువ గల ల్యాప్‌టాప్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అఖిలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 10వ తరగతిలో మంచి ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ ఎడ్యుకేషనల్ అకాడమి ద్వారా ప్రోత్సాహాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. త్వరలో ఈ పాఠశాలను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేలా తమ ఎడ్యుకేషనల్ అకాడమి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి చొరవతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. దీనిని కారణం పట్టుదల, ఆత్మవిశ్వాసం మెండుగా ఉండడమే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగినప్పుడే విజయాలు మీ వెంటే ఉంటాయన్నారు. అదేవిధంగా సైన్స్‌డేకు సంబంధించి 80 మంది విద్యార్థులు మంచి వ్యాసాన్ని రాయడం జరిగిందని, వారందరికీ నిత్య జీవితంలో ఉపయోగపడే రూ.450 లు విలువ గల భౌతిక శాస్త్ర పుస్తకాన్ని వారికి అందజేయడం జరిగిందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి రానున్న రోజుల్లో ఈ పాఠశాల నుంచే మం చి మంచి శాస్త్రవేత్తలు తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, పీఆర్‌కేఆర్ గ్రూపు సభ్యులు సాయి యశ్వంత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, జగదీష్, తదితరులు ఉన్నారు.

## వసతి గృహాల్లోని ప్రతి ఉద్యోగికి ఫేస్ యాప్ తప్పనిసరి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులు సైతం తప్పనిసరిగా ఫేస్ యాప్‌ను ఉపయోగించుకుని హాజరు వేయాలని కోవూరు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో గురువారం పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు మండలాల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు అవగాహన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో పనిచేస్తున్న వంట పనివారు, సర్వెంట్లు, వాచ్‌మెన్లు, వారి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వ హించాలన్నారు. ప్రతి ఉదోనయగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట గదిని ఆరోగ్యకరమైన పరిస్థితిలో ఉంచేలా చూడాలన్నారు. ఆహార పదార్థాలను వృథా చేయకుండా సక్రమంగా పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సమీక్షలో కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్, తదితరులు ఉన్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రవిబాబు సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పడుగుపాడు 3వ సచివాలయం ప్రాంతంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి వారికని స్వయంగా పరీక్షించి వారికి మందులు అందజేయడమే కాకుండా వారిలో స్వాంతన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని క్వాలిటీ కంట్రోల్ డీఈ వేణుగోపాల్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, డ్వామాలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద చేసట్టే పనుల్లో తప్పనిసరిగా ఆ పనికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం చేపట్టిన పనులకు సంబంధించి తనిఖీ నిమిత్తం సోషల్ ఆడిట్ బృందం వచ్చి ఉన్నారని, చేపట్టిన పనులకు సంబంధించి వారికి సమగ్రమైన సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. వారికి కావాల్సిన ఎంబుక్‌లు, రిజిస్టర్లను సకాలంలో చూపించేలా ఫీల్డ్ అసిస్టెంట్లు దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. ఎస్ఆర్‌పీ తిరుపతిరావు, డ్వామా ఏపీవో సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించినప్పుడు గాబరా పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫైర్ సేఫ్టీ ఇన్‌చార్జి అధికారి డి. హరిబాబు సూచించారు. కో వూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో గురువారం కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి సిలిండర్‌లో మంటలు వ్యాపించినప్పుడు ఏ వధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించారు. ముఖ్యంగా గ్యాస్ లీకై మంటలు వ్యాపించినప్పుడు ఎటువంటి గాబరా పడకండా గ్యాస్ నాబ్‌ను ఆపే ప్ర యత్నం చేయాలన్నారు. అదీ వీలు కాకపోతే పూర్తిగా తడిపిన గుడ్డను సిలిండర్‌పై వేసేలా చర్యలు తీసు కుంటే ప్రమాదం జరగకుండా నివారించవచ్చన్నారు. సిలిండర్ 20 నిమిషాల పాటు మంటలు వస్తేనే అది పేలే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ ఎల్. నారాయణ, ఆపరేటర్ వి. శ్రావణ్‌కుమార్, జే. కిరణ్‌కుమార్, టి. శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ప్రధానం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త** : విద్యార్థుల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. కోవూరు లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా వారి సహకారంతో సార్డ్స్ గ్రామాలయ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోని యెడల ఎటువంటి వ్యాధులు వస్తాయో ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రతి రోజు పరిశుభ్రంగా పాఠశాలకు వస్తామని విద్యార్థుల చేత కూడా ప్రతిజ్ఞ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతైనా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం ఏఎస్ కుమార్, డీపీఎం ఎస్‌కే జాకిర్‌లు పలు సూచనలు చేశారు.

## పనులు వేగవంతం కావాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న వివిధ అబివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాల యంలో గురువారం ఆయన పంచాయతీ రాజ్ ఏఈ పరమేశ్వరలింగంతో పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పక ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ పనులపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మనన సుబ్బారెడ్డి ఉన్నారు.

## ఈనెల 5 నుండి అండర్-15,అండర్-19 ఓపెన్

### జిల్లా స్థాయి బాలికల చదరంగం పోటీలు



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త** ఈనెల 5 న అండర్–15 మరియు అండర్ –19 ఓపె న్ బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి పి మస్తాన్‌బాబు తెలిపారు. ఈ పోటీలు కోవూరులోని శ్రీచైతన్య స్కూల్ నందు ఈనెల 5 వ తేదిన అండర్ –15 మరియు అండర్ 19 ఓపెన్ బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు పుట్టిన తేది నుండి ఒక సంవత్సరం లోపు రిజిష్టర్ చేసిన జనన ధుృవీకరణ పత్రం ఖచ్చితంగా సమర్పించాలని ఆయన సూచించారు. అండర్–15 పోటీలకు 1-1-2008 తరువాత జన్మించిన వారు అర్హులు, అండర్ 19 పోటీలకు 1-1-2004 తరువాత జన్మించిన బాలబాలికలు అర్హులు అని ఆయన వివరించారు పూర్తి స్థాయి వివరాలకు 9848147889 పోన్ నెంబర్‌కి సంప్రదించాలని అన్నారు.

## సియం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందజేయాలి



**కావలి రూరల్, మార్చి 1 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం, సిరిపురం, తాళ్ళపాళెం, చెంచు గానిపాళెం గ్రామ పంచాయతీలలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. సచివాలయల కన్వీంర్లు, వాలంటీర్లు, గృహ సారధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిల సమక్షంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయినప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు మాట్లాడారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేయాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మాజీ ఎయంసి వైస్ చైర్మన్ తుళ్ళూరు శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ కందుల శ్రీనివాసులు, ఎయంసి డైరెక్టర్ ఓగిరాల సుధాకర్, వైసిపి నాయకులు కొమరి రాజు, వాయిల తిరుపతి, చిమ్మిలి శ్రీహరినాయుడు, జరుగుమల్లి పెదరాయుడు, చీమకుర్తి కోటయ్య, నాయుడు వెంకట స్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషన్లు వితరణ



**కావలి రూరల్, మార్చి 1 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో బుధవారం సంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న ఐదు మంది పేద మహిళల స్వయం ఉపాధికి కుట్టు మిషన్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యం.అజిత్‌బాబులు మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచితంగా పేద మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించడమే కాకుండా వారికి జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో 5 మంది మహిళలకు సంస్థ సహకారంతో కుట్టు మిషన్లు వితరణ చేయడం జరిగిందన్నారు. కుట్టు మిషన్లు తీసుకున్న మహిళలందరూ సంతోషంగా తమ కుటుంబానికి ఆసరాగా నిలిచి అందరికీ మార్గదర్శకంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్లు అందజేసిన సంస్థ సభ్యులకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యం.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచితనానికి నిర్వచనం కంచెర్ల శ్రీకాంత్



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త** వైసిపి హయాంలో నిరుద్యోగులు నిర్వీర్యమై పోయారని, రాష్ట్రానికి ఒక కంపెనీరాలేదని కోవూరు నియోజకర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శిం చారు. బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన విలేకర్ల సమావేశం అనంతరం ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు తూర్పు రాయలసీమ తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి కంచెర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని ఆయన కోరా రు.ఒ క్కసారి వైసిపి అభ్యర్థి బ్యాగ్రౌండ్, టిడిపి అభ్యర్ధి బ్యాగ్రౌండ్ చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈనెల 13 జరిగే ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి అభ ్యర్దులను గెలిపించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డి కంపెనీలలో వాటాలకోసం ఆసపడి ఒక్క కంపెనీ రాకుండా చేశారని ఆరోపించారు. ఆంధ్రరాష్ట్రం నుండి అమర్‌రాజా కంపెనీని తరిమివేశారు. తిరుపతిలో రిలయన్స్ కంపెనీని రాకుండా చేశారు. సాఫ్ట్‌వేర్ చదువుకున్న విద్యా ర్దులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం ఉద్యోగోలు జీతాలకోసం యాచించాల్సిన పరిస్థితిలో ప్రభుత్వం ఉద్యోగస్తులున్నారని ఆయన విమర్శించారు. ప్రతి నెల జీతాల కోసం కేంద్రాన్ని యాచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పట్టభద్రులు ,ఉద్యోగులు, మేధావులు ఒక్కసారి ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరా రు. ఈకా ర్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేష య్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా బిసిసెల్ విభాగం నాయకులు బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు, వింజం రామానాయుడు, తాళ్ల నరసింహస్వామి, బత్తల కొండయ్య, ఇప్ప గుంట సుధాకర్‌రెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్ ,వల్లూరు శ్రీనివాసులు, వింజం మహేష్‌నాయు డు, దశరద్, నెల్లూరు దయాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, అక్తర్, రహమద్, సుభహాని, కబీర్, మైను, ముత్తు, సందాని, సర్దార్, ప్రసాద్ ,నియోజవకవర్గ క్రిష్టయన్ సెల్ అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, పాల్గోన్నారు.

## డీఎంహెచ్‌ఓని కలిసిన యశ్వంత్ సింగ్



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.యశ్వంత్ సింగ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య కలిసి వినతి పత్రం అందించాడు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ జిల్లాలో పలు మండలాల్లో విషజ్వరాలు ప్రబలతున్నాయని తెలిపారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరానన్నారు. మెడికల్ క్యాంపులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం.విజయకుమార్, వంశీదర్‌రెడ్డి, బీజేవైఎం బుచ్చి మండల అధ్యక్షుడు గెండి.పెంచలక్రిష్ణ, జిల్లా కార్యదర్శి హర్ష. కార్తీక్, రాము, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌ని గెలిపించండి

**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి నిరుద్యోగి ఉందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 47వ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం.గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం.సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో భాగంగా నిరుద్యోగులకు ఏడాదికి ఒకసారి జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని ఇచ్చిన హామీని మాటలకే పరిమితం చేశాడని విమర్శించాడు. ఉపాధ్యాయులకు సీపిఎస్ రద్దు చేస్తానని చెప్పి దానిని కూడా నిలబెట్టుకోలేకపోయాడన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏ మాట కూడా నెరవేర్చలేకపోయాడన్నారు. నిరుద్యోగులు ఇకనైనా జగన్ మాటలకు నమ్మకుండా ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ప్రధాన కార్యదర్శి కేసి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంకితభావంతో మంచిగా చదవాలి




**కావలి, మార్చి 1 ప్రభాతవార్త** విద్యార్థినులు అంకితభావంతో మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కావలి రోటరీ క్లబ్ అధ్యక్షులు, రోహిణి ఆక్వా అధినేత వేలూరి జయచంద్రనాయుడు పిలుపునిచ్చారు. కావలి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు జయచంద్రనాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల లక్ష్యాల్ని ఛేదించేలా ఇష్టపడి చదివి మంచి ఉద్యోగాలలో రాణించాలన్నారు. ఎదుగుదలకు చదువే ముఖ్యమన్నారు. ఏకాగ్రతగా చదువుతూ దేశానికి ఉపయోగపడేలా ఎదగాలన్నారు. చదివిన పాఠశాలకు, జన్మించిన గ్రామానికి మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, రోటరీ క్లబ్ సభ్యులు కె.గోపీకృష్ణ, బచ్చు వీరాస్వామి, చెన్నా వెంకట్రామయ్య, పేరూరి కొండలరావు, ఆరికట్ల మధుసూదన్‌రావు, నల్లూరు రవికుమార్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆటోవాలాలకు క్లాసు పీకిన సిఐ గిరిబాబు



**ఉదయగిరి మార్చి 1 ప్రభాతవార్త** ఉదయగిరిలోని బస్టాండ్ సెంటర్‌లో సి.ఐ వి . గిరిబాబు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఓవర్‌లోడుతో వెళుతున్న వాహనదారులకు ,అధిక లోడ్లతో వెళుతున్న స్కూల్ విద్యార్దులఆటోలకి అవగాహన కల్పించారు. ఆటోలలో ప్రయాణిస్తున్న విద్యార్దులను గమినించిన సిఐ ఆటోను ఆపి రికార్డులు పరిశీలించి సంబంధిత పాఠశాల యాజమాన్యానికి అదికలోడుతో వెళ్లకూడదని సూచిస్తు నోటీసీలు ఇచ్చారు. ఎవ్వరైనా ఆటోలలో ట్రాక్టర్లలో టు విల ్లర్లలో నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణం చేస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార ్యక్రమంలో ఎస్ఐ ఎన్ ప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గోన్నారు.

## బెల్ట్‌షాపుపై దాడి...12 మద్యం బాటిళ్లు పట్టివేత

**కావలి, మార్చి 1 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీలో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు పోలీస్ సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12 మద్యం బాటిళ్ళు పట్టుకున్నారు. బెల్ట్‌షాపు నిర్వాహకుడు పర్తి అంజిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చినట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

## అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్‌లో స్ధానం సాధించిన అక్కా తమ్ముళ్ళు



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీచైతన్య స్కూల్‌లో చదువుతున్న అక్కా తమ్ముళ్ళు మునగాల కారుణ్య,మునగాల లోకేశ్వర్‌రెడ్డి, చదరంలో విశేష ప్రతిభను కనబరచి అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్ విభాగంలో చోటు సంపాదించారు,ఈ సందర్బంగా ఆ చిన్నారులకు ఎం.ఇ.ఒ దిలీప్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ రామాంజనేయులు,డీన్ శ్రీనివాస్ ఆచిన్నారులను ప్రత్యేకంబా శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ సందర్బంగా ఎంఇఒ దిలీప్‌కుమార్ మాట్లాడుతు వ్యవసాయ కుటుంబ నేపద్యం కలిగిన ఈ చిన్నారులు నిత్యం రెండు మూడు గంటలు తగ్గకుండా వేముల ప్రదీప్ వద్ద కోచ్ తీసుకొని ప్రాక్టిస్ చేశారని ఈ సందర్బంగా ఆయన కోచ్ ప్రదీప్‌ను కూడా అభినందించారు. మునగాల మహేంద్రరెడ్డి,మునగాల లక్ష్మీ కుమార్తె కారుణ్య శ్రీచైతన్య స్కూల్‌లో 8 వ తరగతి చదువుతో అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్ సాధించడం అభినందనీయమని అన్నారు.అలాగే మునగాల మల్లికార్జునరెడ్డి,మునగాల దేవసీన కుమారుడైన మునగా లోకేశ్వర్‌రెడ్డి ఏడు తరగతి చదువుతు అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్‌లో స్ధానం సాధించి బుచ్చిరెడ్డిపాళెంకే మంచి పేరు తీసుకొని వచ్చారని ప్రశంసించారు. కార్యణ్య అంతర్జాతీయ రాపిడ్ రేటింగ్ 1160,లోకేశ్వర్‌రెడ్డి 1037 రేటింగ్ సాధించారుని చెప్పారు.వీరిద్దరు గ్రాండ్ మాస్టర్ కావడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని ఎంఇఒ తెలిపారు.తల్లిదండ్రులు,కోచ్‌ల సహాయంతో ఈ చిన్నారులు తప్పక గ్రాండ్ మాస్టర్ కావడం తద్యమని ఎంఇఒ తెలిపారు.ఈ చిన్నారులను ఆశీర్వదించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే



**కావలి, మార్చి 1 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బిజీగా వున్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసానికి లక్ష్మీపురం, దగదర్తి గ్రామాలకు చెందిన కొంతమంది నేతలు సమస్యల పరిష్కారం కోసం వెళ్లారు. వారందరిని కూర్చోబెట్టి ప్రజల సమస్యల్ని తెలుసుకొని అక్కడకక్కడే అధికారుల దృష్టికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీసుకెళ్లారు. సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి, రేమాల వెంకట్రామిరెడ్డి, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కందుకూరు,మార్చి1,ప్రభాతవార్త** కందుకూరు పెద్దబజారులో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శాసనసభ్యుడు మానుగుంటమహీధర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైయ్యారు.ఆర్యవైశ్య పెద్దలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.బుధవారం ఆలయంలో ప్రతిష్ఠించిన శివలింగాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే రాక సందర్భంగా అర్చకులు బాలయ్యస్వామి వేద మంత్రాలతో స్వాగతం పలికి పూజల అనంతరం ఆశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శివ,మురారిశెట్టిశ్రీకాంత్,చక్కా వెంకటకేశవరావు,చీదళ్ల వేణుగోపాల్‌రావు,మురారిశెట్టి వెంకటేష్,సూరం వేణుగోపాల్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో సిమెంట్ బ్రిక్స్ ప్యాక్టరీ అభినందనీయం



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కట్టుబడిపాళెంలో బుధవారం అమారి శ్రీనివాసులు,మంజూరు బార్గవి ఏర్పాటు చేసిన సిమెంట్ బ్రిక్స్ తయారీ ప్యాక్టరీని బుచ్చిరెడ్డిపాళెం పుర పాలక సంఘం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు జగనన్న కాలనీలకు అందుబాటులో ఈ ప్యాక్టరీని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.సిమెంట్ బ్రిక్స్ ఇతర ప్రాంతాల నుండి తీసుకొని రావడం వల్ల ట్రాన్స్‌పోర్టు,డ్యామేజి,అంతా కలుపుకుంటే తడిచి మోపిడౌతుందని చెప్పారు.కాలనీ వద్దనే బ్రిక్స్ ప్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల లబ్దిదారులకు ఎంతో మేలు చేసినట్లు అయిందని ఆమె ఆమారి శ్రీనివాసులు దంపతులను అభినందించారు.అనంతరం పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి మాట్లాడుతు కట్టుబడిపాళెంలో పెద్ద ఎత్తున గృహనిర్మాణాలు జరుగుతున్నాయి.ఈ ప్రాంతంలో సిమెంట్ బ్రిక్స్ ప్యాక్టరీ తయారు చేయడం శుభప్రదమని అనా ౧ రు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ తిరువాయిపాటి నందకుమార్,కౌన్సిలర్లు మోర్ల జయంతి,బిట్రగుంట ప్రమీలమ్మ, యానాదిరెడ్డి, వైసిపి నాయకులు హరిరెడ్డి,రమేష్‌రెడ్డి,మోహన్,కౌన్సిలర్ నాగరాజు, తదితరులు పాల్గోన్నారు.పూజా కార్యక్రమాలను వేదగిరి రామకృష్ణా చార్యులు నిర్వహించారు.

## మాజీ మంత్రిని అనిల్‌ని కలిసిన గుల్లపల్లి



**కోవూరు మార్చి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్ద చేర్మెన్ పదవి రావడానికి సహకరించిన మాజీ మంత్రిఅనీల్‌కుమార్‌యాదవ్‌ను బుధవారం సాయింత్రం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిశాలువా పుష్పగుచ్చంతో సంస్ద చైర్మన్ జి.విజయ్‌కుమార్ ఆయనను అభినందించారు.
ఈకార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయసలహామండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఇందుకూరుపేట కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎం శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేలా వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను, వార్డులను, రూములను, ప్రయోగశాలను, ఆపరేషన్ థియేటర్‌లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల అంటే ప్రజలకు మరింత నమ్మకం కలగాలన్నారు. ప్రభుత్వం కూడా వైద్య శాఖలో అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనేక పరికరాలను ఆసుపత్రులకు అందించడం జరిగిందన్నారు. కొన్ని ప్రైవేట్ వైద్యశాలల్లో లేని పరికరాలు కూడా మన ఆస్పత్రి ల్యాబ్‌లో ఉండడం ఆశ్చర్యకరమన్నారు. రానున్న రోజుల్లో ఈ ఆస్పత్రిని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్యులు కూడా తమవంతు బాధ్యతలను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇపనపటికే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉండడం, రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో ఉండడం పట్ల సూపరింటెండెంట్‌లను, వైద్యులను ప్రత్యేకంగా అబి. నందించారు. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, వైద్యులు , స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఉన్నారు.

## చిన్నాన్నను చంపిన ఘనుడు జగన్



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** అధికారం కోసం సొంత చిన్నాన్నని చంపిన ఘన చరిత్ర గల వ్యక్తి జగన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి.మాణిక్యాలరావు మండిపడ్డారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా పిల్లి.మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి.వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రిని చంపారని రిలయన్ మీద నిందలు మోపి ఇప్పుడు వాళ్లకే రాజ్యసభ సీటు ఇస్తావాని విమర్శించారు. ఏపీ ప్రజల నమ్మకాన్ని జగన్ పోగొట్టుకున్నారన్నారు. దొంగలు దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి నకిలీ మద్యం కేసులో ముద్దాయి, సిలికా, అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తన్నారు. పేర్నాటిని గెలిపిస్తే శాసనమండలి కలుషితం అవుతుందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని టీడీపీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని కోరారు. వైసీపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని దొంగ ఓట్లను నమోదు చేయించుకుందని వారు ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు మూడు వేల ఓట్లు దాకా దొంగ ఓట్లను నమోదు చేశారన్నారు. కన్నతల్లిని, తోడబుట్టిన చెల్లిని దూరం పెట్టిన జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని మాణిక్యాలరావు దుయ్యబట్టారు. బాబాయ్‌ని హత్య చేసి ఆ సానుభూతితో సీఎం అయ్యాడన్నారు. రిలయన్స్ జగన్ కలిసి రాజశేఖర్‌రెడ్డిని హత్య చేశారనే అనుమానాన్ని వారు వ్యక్తంచేశారు. ఇలాంటి బిడ్డ రాష్ట్ర ప్రజలకు ఉంటే ఎప్పుడో చంపేశావారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు ముప్పాళ్ళ.విజేతరెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, కాకర్ల.తిరుమలనాయుడు, కప్పిర.శ్రీనివాసులురెడ్డి, ఖాధర్‌బాషా, ప్రశాంత్, కొమారి.విజయ, మొయినుద్దీన్, అన్నంగి.ప్రసాద్, బొమ్మి.సురేంద్ర, మామిడాల.మదు, కప్పిర.రేవతి, సుశీలమ్మ, శ్రీదేవి, కొల్లూరు.విజయ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లతో బెదిరిస్తున్న వైసీపీ



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రతి వార్డు, గ్రామ సచివాలయాల్లోని ఓట్ల కోసం వాలంటీర్లతో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని లేనిపక్షంలో మీకు అందాల్సిన పథకాలను ఆపేస్తామని వైసీపీ నాయకులు, వాలంటీర్ల చేత బెదిరిస్తున్నారని భారతీయ జనతా పార్టీ నాయకులు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ ఆరోపించారు. బుధవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని రంగాలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. ఉద్యోగుల వయో పరిమితిని టీడీపీ రెండేళ్ళు పెంచడంతో ఆనాడు పాదయాత్రలో జగన్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎలాని, చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేస్తున్నాడని ఆనాడు ప్రశ్నించాడన్నారు. తాను అధికారంలోకి వస్తానే సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడని మూడేన్నరేళ్ళు దాటినా దాని ఊసే లేదన్నారు. మంచి పిఆర్‌సీ ఇస్తానని జగన్ ప్రగల్బాలు పలికి వారికి రావాల్సిన నగదునే తిరిగి వారికే ఇచ్చాడని ధర్నాలకు దిగితే వారిని అణగతొక్కేందుకు పోలీసుల చేత లాఠీ చార్జీ చేయించిన ఘనత వైసీపీదేనన్నారు. ఇంత జరిగినా ఏ ముఖం పెట్టుకుని ఉపాధ్యాయుల ఓట్లు కావాలని అడుగుతున్నారన్నారు. ప్రతి ఏడాది జనవరిన జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నావ్ ఎక్కడ ఆజాబ్ క్యాలెండని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతమందికి ఇచ్చావని, కనీసం ప్రైవేటు ఉద్యోగాలు ఇవ్వాలన్నా పరిపాలన చూసి ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం నుంచి వెళ్ళిపోయాయన్నారు. ఎన్ని పరిశ్రమలు రాష్ట్రాలనికి తీసుకొచ్చారో వైసీపీ ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులకు ఒకటో తేదీ కాదుకదా కనీసం 20 తారీఖున కూడా జీతభత్యాలు ఇవ్వలేని చవట ప్రభుత్వం ఏదైనా అది జగన్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా పూర్తిస్థాయిలో చేపట్టలేని ప్రభుత్వ వైసీపీయేనని విమర్శించారు. ఇప్పటి వరకు గత ప్రభుత్వాలు చేపట్టిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం వైసీపీ ఏ ఒక్క కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. కరోనా సమయంలో దేశంలో మరణాల సంఖ్యను ఇతర దేశాలతో పోల్చితే ఎంతో మరణాల సంఖ్యను తగ్గించిన ఘనత నరేంద్రమోదేదన్నారు. ప్రవాస ఆంధ్రులను కూడా ఉక్రెయిన్‌లో యుద్ధం జరుగుతున్న తరుణంలో 22,300మందిని దేశానికి తీసుకొచ్చిన ఘనుడు మోదీ అని కొనియాడారు.

మోదీ తల్లి చనిపోయినా సామాన్య మానవుడుగా ఎలా జీవించాలో తెలియచేశాడని, అదే ఈ ప్రభుత్వంలో మంత్రి, ఎమ్మెల్యేల తల్లిదండ్రులు చనిపోతే ఎంతో హంగామా చేస్తారని, దానిని కూడా రాజకీయం చేస్తారని తీవ్రస్థాయిలో విమర్శించాడు. మోదీ చేపడుతున్న సంస్కరణలను చూసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి మన గొంతుకను పెద్దల సభలో వినిపించాలని పిలుపునిచ్చారు. వాలంటీర్ల వ్యవస్థపై హైకోర్టు సామాన్యుడి ఆధారాలు అందుతున్నాయని ఇది మంచి పద్ధతి కాదని వైసీపీ చీవాట్లు పెట్టిన సంగతిని వారు గుర్తుచేశారు. ఓట్ల కోసం నిరుద్యోగులను, ఉద్యోగులను ప్రలోభాలకు కూడా గురి చేస్తున్నారన్నారు. వైసీపీ చేస్తున్న ఎన్నికల కోసం చేస్తున్న అసంఘటిత కార్యకలాపాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామాని హెచ్చరించారు. ఇప్పటికే అధికార పార్టీ దొంగ ఓట్లను కూడా నమోదు చేసుకుందని వారు వెల్లడించారు. ఏది ఏమైనా దయాకర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలకు ఓటు వేస్తే మోదీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందన్నారు. వైసీపీ చేస్తున్న అరాచకాలకు, అవినీతికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు మిడతల.రమేష్, గడ్డం.విజయకుమార్, యశ్వంత్‌సింగ్, రాము, కార్తీక్, పెంచలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలకు నిరసనగా త్వరలో పోరాటాలు



**నెల్లూరు,మార్చి1 ప్రభాతవార్త-విద్య** పరదాలు లేకుండా రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో కూడా పర్యటించలేని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారంలోని రావటం కల్ల అని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్వర్యంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా బుధవారం నగరంలోని స్ధానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ప్లకార్డులు పట్టుకుని వినూత్న రీతిలో ఆందోళణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో సెక్యురిటీ లేకుండా పర్యటించలేని ముక్యమం త్రి రానున్న ఎన్నికల్లో 175కి 175స్ధానాలను సాధించి అధికారంలోకి రావాలనుకోవటం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల ముందు అసాధ్యమైన పనులను సుసాద్యం చేస్తామని హామీ ఇచ్చి , అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలన నానా ఇబ్బందులకు గుర్తిచేస్తున్న జగన్ అత్యంత ప్రజా వ్యతిరేఖతను సాధించిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిపోతారన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు అంశం నేటికి పూర్తిచేయలేదని, సంపూర్ణ మద్యపాన నిషేదం అని ప్రకటించి రాష్ట్రంలో నకిలీ మధ్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. నిరుద్యోగ బృతి, జాబ్‌క్యాలెండర్, రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి వంటి వాగ్దానాలు నీటి మీద మూటల్లా మిగిలాయని దుయ్యబట్టారు. సంక్షేమం, అభివృద్ధి అంటే కేవటం బటన్ నొక్కి నగదును అందించటం కాదని, అనవసరపు సంక్షేమాన్ని చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. 1వ తేదీన రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ స్ధితిలో రాష్ట్రం ఉందని ఇందుకు ముఖ్యమంత్రి చేతకాని పాలనే కారణమన్నారు. ఇప్పటికే 10 నియోజకవర్గాల్లో 10మంది ఎమ్మెల్యేలు దిక్కార స్వరాన్ని వినిపిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో 5 సీట్లు వైకాపా సాధించలేదన్నారు. అ క్రమార్జనే ద్యేయంగా పాలన సాగిస్తున్న జగన్‌ను ఎదిరించి ప్రజలకు సంక్షేమాన్ని అందించే సత్తా తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు మాత్రమే ఉందన్నారు. తమఅధినతను అందరూ ఆదరించాలని ఆయన కోరారు. ప్రజావ్యతిరేఖ విదానాలను ఎండగదుతు త్వరలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళణ చేపట్టనున్నామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు లక్ష్మీ, కాందర్, షాజహాన్, ప్రసన్న, ప్రశాంత్‌గౌడ్, హేమంత్ యాదవ్, హరి, మౌనీష్, రాజా,ప్రతాప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో ఉంటే- అండగా వుంటా



**కలువాయి మార్చి 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరి సమన్వయ కర్తగా నాకు అప్పగించిన ఈ బాధ్యతతో అందరికి అందుబాటులో ఉంటానని,అండగా ఉంటానని కలువాయి మండలాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డవలప్‌మెంట్ చైర్మన్ తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సిపి పార్టీ అధ్యక్షులు వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు.సమన్వయకర్తగా మొదటి సారి కలువాయికి వచ్చిన సందర్బంగా ఆత్మీయ సమావేశాన్ని కలువాయి వైసిపి శ్రేణులు అభిమానులు బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర బ్ంగా రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా చేపట్టిన సంక్షేమపధకాలు అర్హులందరికి అందడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో వైసిపికిమళ్లి అధికారం పట్టం కట్టి జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా ఆదరించాలని ఆయన కోరారు. ఎంఎల్‌సి ఎన్నికలలోబిసిలకే ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి వారిని అందలం ఎక్కించడం చరిత్రలో మొదటి సారిగా వైఎస్ఆర్‌సిపి పార్టీముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమైందని అన్నారు. జరగబోయే ఎంఎల్‌సి ఎన్నికలలో పార్టీ బలపరచిన వ్యక్తులను ఆదరి ంచి గెలిపించాలని ఆయన కోరారు.ఎంఎల్‌సి ఎన్నికల తరువాత సంక్షేమపధకాలు ప్రజలకు వివరిస్తు పొరపాట్లను సరిదిద్దుతు అందరి సహకారంతో గడగడపకు మన ప్రబుత్వం ప్రారంభిస్తామని నేదురుమల్లి తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి మేరిగ మురళీదర్,జడ్‌టిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పెంచల నరసారెడ్డి, పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,పెంచలకోన మాజీ చైర్మన్ నెల్లూరు రవీంద్రరెడ్డి,సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి,సచివాలయాలల మండల కన్వీనర్ మాదాస్ యజ్ఞపవన్,మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ చల్లా రఘురామిరెడ్డి నాయకులు మేకపాటి వెంకటనరసారెడ్డి,చల్లా శ్రీనివాసులురెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మహ్మద్‌రఫీ,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వైసిపి నాయకులు పాల్గొన్నా రు. ఈకార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి సన్నిదిలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.అనంతరం జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు,కార్యకర్తలతో భారీ ఎత్తున నేదురుమల్లి స్వాగత ర్యాలీని నిర్వహించారు.

## బాబు జగజ్జీవన్‌రావు 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**నెల్లూరు టౌన్,మార్చి1,ప్రభాతవార్త** విజయవాడలోని సు ్వతి వనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కనే డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం నెల్లూరు నరగంలోని కొండాయపాలెం గేటు సమీపంలో అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర అధ్యక్షులు పేరిపోగు వెంకటేశ్వర రావు మాదిగ కోరారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగలపట్ల వివక్ష చూపుతోందని విమర్శించారు.ఇటీవల జరిగిన శాసనమండలి స్ధానాలకు సంబంధించి మాలలకు 4స్ధానాలు ఇచ్చి మాదిగలకు 2స్ధానాలు ఇవ్వటం ఏమిటని ఆవేదన వ్యక్తపరిచారు.డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావు విగ్రహం ఏర్పాటుకు సంబంధించి మార్చి 24న విజయవాడ గాంధీనగర్‌లో ఐలాపురం కన్వర్షన్ సెంటర్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ ్ఞప్తి చేశారు.సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పందింటి సుబ్బయ్య మాదిగ మాట్లాడుతూ నెల్లూరు,చిత్తూరు జిల్లాలకు సంబంధించి మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత లేకుండా చేశారన్నారు.ఈ సమావేశంలో పి.వెంకటేశ్వరరావు,పి.చిన్నయ్య,బద్దిపూడి వెంకటరావు,ఆనందరావు,ఇండ్ల చిరంజీవి,పలిగేల రమణయ్య, జలాది శ్రీనివాసులు,వి.సల్మాన్,తాడిపర్తి రఘు తదితరులు పాల్గొన్నారు.